క్లుప్తంగా

26 నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 26 నుంచి ఆధార్ నవీకరణ శిబిరాలను నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ కె.రత్నకుమారి తెలిపారు. 26, 27లలో వెదురు మూడి, వాకతిప్ప నల్లూరు సచివాలయాలు, 28, 29లలో అంగరలోని శ్రీసిద్ధార్థ కళాశాల, కోరుమిల్లి సచివాలయాల్లోనూ ప్రత్యేక ఆధార్ వైద్య శిబిరాలను నిర్వహించనున్నామన్నారు. ఆయా శిబిరాల్లో కపిలేశ్వరపురం, వల్లూరు, టేకి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు ఇనుమర్తి మల్లేశ్వరరావు, కోరా దొరబాబు, ఫణీంద్రలు సేవలందిస్తారని ఎంపీడీఓ తెలిపారు. విద్యాపరమైన అంశాల్లో ప్రభుత్వ లబ్ధిని పొందేందుకు సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సర్టిఫికెట్లు పక్కాగా నవీకరించనున్నామన్నారు. విద్యార్థులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రత్నకుమారి తెలిపారు.

పడి తొక్కిన అయ్యప్ప మాలధారులు



అంగరలో గ్రామోత్సవం చేస్తున్న అయ్యప్ప మాలధారులు

కపిలేశ్వరపురం: అంగరకు చెందిన అయ్యప్ప మాలధారులు గురువారం పడి తొక్కుతూ గ్రామంలో ఊరేగారు. గ్రామానికి చెందిన తోరాటి శ్రీనివాస్, సత్యజ్యోతి దంపతులు ఆధ్వర్యంలో గణపతి హోమం, అయ్యప్ప గ్రామోత్సవం నిర్వహించారు. దీపారాధనలో భాగంగా స్వామిని కీర్తిస్తూ భక్తిగీతాలను ఆలపించారు. చిన్నారులు అయ్యప్ప వేషధారణలో అలరించారు. ముక్కామల కామేశ్వర శర్మ చేతుల మీదుగా మాలధారులతో విశేష పూజలు చేయించారు.

21 మందికి కంటి పరీక్షలు



అంగర పీహెచ్‌సీలో కంటిని పరీక్షిస్తున్న ఆప్తాలమిక్ అధికారి సత్యనారాయణ

కపిలేశ్వరపురం: అంగర పీహెచ్‌సీ నూతన బ్లాక్‌లో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆప్తాలమిక్ అధికారి ఎస్. సత్యనారాయణ 21 మంది రోగుల కళ్లను పరీక్షించారు. ముగ్గురుకి కాటరాక్ట్ శస్త్ర చికిత్స చేయాల్సి ఉన్నట్టు గుర్తించారు. 15 మందికి కళ్లజోళ్లు అవసరమని నిర్ధయించారు. శిబిరాన్ని వైద్యాధికారి పీఎస్ఎస్‌డి రత్నకుమారి పర్యవేక్షించారు. శిబిరంలో ఎంపీహెచ్‌ఈఓ జిత్తుక మల్లికార్జునుడు, హెల్త్ విజిటర్ తాతపూడి మేరీమణ, సిబ్బంది దుర్గ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

దంతాల ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం



శిబిరం వద్ద దంత పరీక్షలు చేస్తున్న క్రాంతికుమార్

కె.గంగవరం: గ్రామీణ ప్రాంత ప్రజలు దంతాలు పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని ప్రముఖ దంత వైద్యుడు క్రాంతికుమార్ సూచించారు. మండలంలోని దంగేరు గ్రామ పంచాయతీ శివారు వాసాలరేవులో మత్స్యకార దినోత్సవం సందర్భంగా గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని మత్స్యకారులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి మందులు, టూత్ పేస్టులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దంతాలను ఆరోగ్యకరంగా ఉంచుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దంతాలు ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఆరోగ్యకరంగా ఉంటాడని ఏ సమస్య వచ్చిన దంత వైద్యులను సంప్రదించాలని ఆయన కోరారు.

పూడికతీత పనులు



పూడికతీత పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ రవి

మండపేట: పట్టణంలోని 8వ వార్డులో డ్రైన్లలో పూడిక తీత పనులు చేపట్టారు. శ్మశాన వాటిక రోడ్డు, ఎస్సీ పేటలోను ఈ పనులను గురువారం మున్సిపల్ శానిటరీ అధికారులు నిర్వహించారు. అలాగే ఎండీవో కార్యాలయం వీధి, అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ వీధుల్లో కూడా పూడికతీత పనులు నిర్వహించారు. ఆ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ పనులను పర్యవేక్షించారు. మున్సిపల్ సిబ్బంది, హెల్త్ సెక్రటరీ రాజేష్ వర్కర్స్ ఖండవల్లి ఏసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఘాటెక్కిన ఉల్లి..

- కోయకుండానే కన్నీరు
- కిలో రూ.50 పైమాటే..
- ఇబ్బందుల్లో పేద, మధ్యతరగతి ప్రజలు



కె.గంగవరం: సాధారణంగా ఉల్లిపాయ కోస్తే కన్నీళ్లు వస్తాయి. కానీ ప్రస్తుతం వంటింటిలో మహిళలకు ఉల్లిపాయ కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి. అమాంతం పెరిగిన ఉల్లి ధర వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు నిత్యం ప్రతి ఆహార పదార్థాల్లో ఉపయోగించే ఉల్లిపాయలను ప్రస్తుతం బంగారంలా చూసుకుంటున్నారు. ఉల్లిపాయ వాడకుండా కూరలు ఉండుకోవాల్సిన పరిస్థితి. గత మూడు నెలల క్రితం కిలో రూ.25 నుంచి రూ.30 లోపు వచ్చే ఉల్లిపాయలు ప్రస్తుతం రూ.60 నుంచి 80 వరకు పలుకుతోంది. దీంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉల్లిపాయ కొరతను బూచిగా చూపిస్తూ దళారులు పేద ప్రజల వద్ద నుంచి సొమ్ములు దండుకుంటున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుంది. నిత్యావసరాలతో ఎటువంటి సంబంధం లేదన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా ఉల్లిపాయలు దిగుమతి కాకపోవడంతోనే ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఉల్లి వ్యాపారులు వివరిస్తున్నారు. ఉల్లి ధర మరింత పెరిగే అవకాశం ఉందంటూ తెలిపారు. దీంతో హోటల్ వ్యాపారస్తులు ఉల్లి వినియోగం తగ్గించి, ఉల్లి స్థానంలో క్యాబేజీ వినియోగిస్తున్నారు.

వినియోగదారులదీ అదే పరిస్థితి...

ప్రస్తుతం వినియోగదారులు దాదాపు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నెల రోజుల్లోనే కిలో ఉల్లి ధర రూ.70 దాటింది. రానున్న రోజుల్లో ఈ ధర మరింత పెరుగుతుందని వ్యాపార వర్గాలు బహిరంగంగానే చెబుతున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ధరల పెరుగుదల గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పెరిగినా, తగ్గినా ఎటువంటి సంబంధం లేనట్లు వ్యవహరించడంపై వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతు బజార్లు, చౌకదుకాణాల ద్వారా ఉల్లిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

శుభకార్యాలకు ధరాభారం

కార్తిక మాసం పురస్కరించుకొని శుభకార్యాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పవిత్ర కార్తిక మాసంలో ఎక్కువగా కూరగాయలపైనే ఆధారపడుతుంటారు. దీంతో ఉల్లి ధరని తట్టుకోవడం కష్టసాధ్యంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరితో పాటు హోటళ్ల నిర్వాహకులు ఉల్లి ధరతో గగ్గోలు పెడుతున్నారు. నిత్యం 50 నుంచి 100 కేజీల వరకూ ఉల్లిని ఓ మోస్తరు హోటళ్ల నిర్వాహకులు వినియోగిస్తూ ఉంటారు. ఉల్లి ధరల పెరుగుదల వల్ల రూ.2000 వరకు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లి స్థానంలో క్యాబేజీ వినియోగిస్తూ కాలం గడుపుతున్నా, ఉల్లి సలాడ్ అంటూ ఉల్లి ప్రియులు కోరుతుంటూ ఇవ్వలేక సతమతమవుతున్నారు. దీంతో ఉల్లిని తప్పనిసరిగా అడిగే వారికి బిల్లులో అదనపు ధర వసూలు చేస్తున్నామని చెబుతున్నారు.

ప్రభుత్వ వైఫల్యమే కారణం



ఎప్పుడు అధికార పార్టీ నేతలు దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ప్రజల సమస్యలను గాలికి వదిలేశారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఉల్లి ధర పెరగడానికి కూడా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం.

– బత్తుల విజయకుమారి, కుందూరు మాజీ సర్పంచ్

కూరగాయల ధరల అదుపు చేయాలి



ప్రస్తుతం కురగాయల ధరలతో పాటు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి వీటి ధరలు నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి. ఉల్లి ధర విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

– కదలి విజయదుర్గ, ఎంపీటీసీ సభ్యురాలు, పేకేరు

సత్తిబాబుకు పరామర్శ



తణుకువాడలో సత్తిబాబు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సూర్యప్రకాశ్ తదితరులు

కాజులూరు: తణుకువాడ వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ కార్యదర్శి పితాని సత్తిబాబు తండ్రి పితాని అప్పారావు గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. సూర్యప్రకాశ్ తదితర నాయకులు బుధవారం సత్తిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఆయన కార్యకర్తలను కలుసుకుని ప్రజాసమస్యలపై చర్చించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. పథకాలు అందక పలు వర్గాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోవటంతో పేదలకు వైద్యం అందడం లేదన్నారు. గొల్లపాలెం పీఏసీఎస్ మాజీ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, పోతు శ్రీనివాసు, మాత నూకరావు, మాదిరెడ్డి పృథ్వీ, నున్న లక్ష్మణరావు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన



వేగాయమ్మపేటలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామ ఎస్సై ఎం.లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం వేగాయమ్మపేట, కాపవరం జెడ్పీ హైస్కూళ్లలో మహిళా సంరక్షణ, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అంతే కాకుండా ఎస్సై సూచనల మేరకు పోలీస్ సిబ్బంది మూడు టీంలుగా ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ పరిధిలోని 18 పాఠశాలల్లో అవే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయాల పరిరక్షణకు పాటుపడాలి



విజయవాడ హైందవ శంఖారావం కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

కాజులూరు: దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వాలు పాటుపడాలని రామచంద్రపురం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ దూడల శంకరనారాయణమూర్తి అన్నారు. గురువారం కోలంకలో హైందవ శంఖారావం మండల కన్వీనర్ కంబాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ చట్ట సవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుటిందన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ 2025 జనవరి ఐదున విజయవాడలో హైందవ శంఖారావం నిర్వహిస్తుందన్నారు. ఇందులో అందరూ భాగస్వాములై హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి, రక్షణ, సమాజ సంరక్షణకు మద్దతు తెలపాలన్నారు. అనంతరం విజయవాడ హైందవ శంఖారావం కరపత్రాలు, వాల్‌పోస్టర్లను సంఘ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ యానం కండ కార్యవాహ ఎస్‌పీవీ రామారావు, సంఘ నాయకులు రొక్కాల సత్తిబాబు, పినిపే సతీష్‌చంద్ర, డీవీఎల్‌పీ రాజు, పవన్, ఆచార్యులు పాల్గొన్నారు.

శెట్టిబలిజల ఐక్యతను చాటుదాం



వనసమారాధనలో ఐక్యత చాటుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం తదితర సంఘం నేతలు

రామచంద్రపురం: సామాజిక పరంగా ఐక్యతను చాటుతూ శెట్టిబలిజల అభివృద్ధికి పనిచేద్దామని మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణంలోని టౌన్ హాల్ వద్ద నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం అధ్వర్యంలో గురువారం కార్తిక వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఉసిరిచెట్టు వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం వన సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న రెడ్డి సుబ్రహ్మణ్యం, శెట్టిబలిజ సంఘం జిల్లా నేతలు చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి సత్యం తదితరులు మాట్లాడుతూ రాజకీయంగా, సామాజికంగా శెట్టిబలిజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గానికి చెందిన ప్రముఖ వైద్యులను, ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. సంఘం నేతలు దొంగల శ్రీధర్, గుత్తుల వీరన్నశెట్టి, టేకుమూడి సత్యనారాయణ, పితాని సుబ్రహ్మణ్యం, నరాల సురేష్, నున్నబోయిన ప్రసాద్, విత్తనాల వెంకటరమణ, దంగేటి గౌరీశంకర్, పంపన ధర్మశ్రీను, గుబ్బల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో..

కె.గంగవరం: ఈ నెల 23న శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం దివంగత పిల్లి అప్పారావు ఆడిటోరియం ప్రాంగణం (బీసీ కమ్యూనిటీ హాలు) వద్ద నిర్వహించనున్న నియోజకవర్గ శెట్టిబలిజ కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శెట్టిబలిజ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. రామచంద్రపురం పట్టణం, రామచంద్రపురం మండలం, కె.గంగవరం మండలం, కాజులూరు మండలాల నుంచి శెట్టిబలిజ సంఘీయులు కుటుంబ సమేతంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నరాల ఏడుకొండలు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, నాయకులు పంపన సుబ్బారావు, దంగేటి చిన బాబు, పెంకే వీరరాఘవులు, కోట వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీఐ దొరరాజు

మండపేట: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని రూరల్ సీఐ పి.దొరరాజు పేర్కొన్నారు. మారేడుబాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మహిళా సాధికారత సమితి ఆధ్వర్యంలో మహిళల సంరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ టీకేవీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో సీఐ దొరరాజు పాల్గొని ప్రసంగించారు. టెక్నాలజీని అడ్డం పెట్టుకుని కొంత మంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాను కొంతవరకూ మాత్రమే వాడాలన్నారు. ఎక్కువ సమయంలో అందులో లీనమై ఉండిపోతే భవిష్యత్తుపై ప్రభావం పడుతుందన్న విషయం విద్యార్థులు గ్రహించాలన్నారు. టౌన్ ఎస్ఐ హరికోటి శాస్త్రి మాట్లాడుతూ అపరిచితులు ఎవరైనా కాల్ చేసి నంబరు అడిగితే ఇవ్వవద్దన్నారు. విద్యార్థినులకు ఏదైన ఆ సమస్య వచ్చినప్పుడు వెనుకంజ వేయకుండా వెంటనే 112 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సాధికారిత సమితి కన్వీనర్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్, అధ్యాపకులు కిరణ్‌కుమార్, డాక్టర్ కేవీ స్వార్ మధుకుమార్, వీరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పీఎంపీల కార్తిక వనసమారాధన



క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యనిపుణుడు శేషగిరిరావు

మండపేట: పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన కార్యక్రమాన్ని సభ్యులు ఘనంగా నిర్వహించారు. కపిలేశ్వరపురం మండలం నేలటూరులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వనసమారాధనను నిర్వహించారు. పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు కోన సత్యనారాయణ సారథ్యంలో నిర్వహించిన సమారాధనకు కాకినాడ అరుణ హాస్పిటల్ వైద్యనిపుణుడు, జనరల్ సర్జన్ డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు పీఎంపీలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అనంతరం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో గైనకాల జిస్టు హిమబిందు, న్యూరో సర్జన్ రాధాగోపాల కృష్ణ, అసోసియేషన్ నాయకులు వీబీటీ రాజు, తోరాటి ప్రభాకరరావు, బల్లా శ్రీనివాసరావు, నొడు వెంకటరమణ, సూరంపూడి వీరభద్రరావు, బల్లా వెంకటరవణ, మట్టా వీరబాబు, ఇరవాడ రవికుమార్, వానపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మండపేట: వార్షిక మరమ్మతుల కారణంగా ఏడిద సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది ఈ విషయాన్ని ఏపీఈపీడీసీఎల్ ఈఈ కొల్లి రత్నాలరావు గురువారం ఒక ప్రకటన తెలిపారు. ఏడిద, సావరం తదితర గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

పలు ఇసుక ర్యాంపుల పరిశీలన

రావులపాలెం: మండలంలోని ఊబలంక ఇసుక ర్యాంపును గురువారం కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ పరిశీలించారు. త్వరలో ప్రారంభం కానున్న ఉచిత ఇసుక పంపిణీలో ఇసుక ర్యాంపు నిర్వహణ, నిబంధనల అమలు తదితర అంశాలపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరలో బుకింగ్ ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసి ఇసుకను అందిస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దారు ముక్తేశ్వరరావు, ఆర్ఐ సుజాత తదితరులు ఉన్నారు.

ఇసుక రీచ్‌ల్లో నిబంధనలు పాటించాలి

ఆత్రేయపురం: ఇసుక రీచ్‌ల తవ్వకాల్లో నిబంధనలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీకర్ హెచ్చరించారు. గురువారం మండలంలోని ఆత్రేయపురం, పులిదిండి, నార్కెడ్‌మిల్లి ఇసుక రీచ్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. అయా గ్రామాల వద్ద ఇసుక రీచ్‌లో పలు సమస్యలను ఆయన వద్ద ఏకరవు పెట్టారు. ఆయా రీచ్‌ల వద్ద సిబ్బందికి, కాంట్రాక్టర్లకు పలు సూచనలిచ్చారు. రీచ్‌ల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు జరపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు, ఎంపీడీఓ బీఎస్ఎన్ వెంకట్‌రామన్, ఎస్సై ఎస్.రాము, డీటీ శ్రీరామచంద్రమూర్తి, ఆర్ఐ ఎం.భాను, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పాఠశాలల పనివేళల మార్పు

పైలట్ ప్రాజెక్టులో 22 పాఠశాలల్లో అమలు

రాయవరం: పాఠశాలల పని వేళలను మార్పు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా తొలుత పైలట్ ప్రాజెక్టుగా మండలానికి ఒక పాఠశాలలో అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం పనివేళల మార్పు, ఎంపిక చేసిన పాఠశాలలతో ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పాఠశాలలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నారు. అయితే ఈ సమయాన్ని మార్పు చేశారు. పాఠశాలలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ సమయ వేళలను పాటించేలా జిల్లాలో మండలానికి ఒక పాఠశాల వంతున 22 పాఠశాలలను ఎంపిక చేశారు. నూతనంగా అమలు చేస్తున్న సమయ వేళల్లో భాగంగా మధ్యాహ్నం 12.45 నుంచి 1.45 గంటల వరకు లంచ్ బ్రేక్ ఇస్తున్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ఎంపిక చేసిన పాఠశాలల్లో అమలు చేస్తారు. తిరిగి వచ్చే నెల ఒకటో తేదీ నుంచి పాత పద్ధతిలోనే పాఠశాలలను నిర్వహిస్తారు. జెడ్పీహెచ్ఎస్ నేదునూరు, జెడ్పీహెచ్ఎస్(బాలికలు), కండ్రిగ, జెడ్పీహెచ్ఎస్ దేవగుప్తం, మున్సిపల్ ఉన్నత పాఠశాల కొంకాపల్లి, జెడ్పీహెచ్ఎస్ పుల్లేటికుర్రు, జెడ్పీహెచ్ఎస్ ర్యాలి, జెడ్పీహెచ్ఎస్ కేశనకుర్రుపాలెం, జెడ్పీహెచ్ఎస్ గంగవరం, జెడ్పీహెచ్ఎస్ అంగర, జెడ్పీహెచ్ఎస్ సాపేవారిపల్లె, జెడ్పీహెచ్ఎస్ బట్టేలంక, జెడ్పీహెచ్ఎస్ మొగలికుదురు, ఎస్‌జీ మున్సిపల్ ఉన్నత పాఠశాల అంకసానిచెరువు, జెడ్పీహెచ్ఎస్ ముమ్మిడివరం, జెడ్పీహెచ్ఎస్(బాలురు) మానేపల్లి, జెడ్పీహెచ్ఎస్ ద్రాక్షారామ, జెడ్పీహెచ్ఎస్ రాయవరం, జెడ్పీహెచ్ఎస్ కడలి, జెడ్పీహెచ్ఎస్ వీవీ మెరక, జెడ్పీహెచ్ఎస్ గొల్లవిల్లి పాఠశాలలను పైలట్ ప్రాజెక్టులో ఎంపిక చేశారు. ఈ పాఠశాలల్లో నూతన సమయ వేళలు అమలవుతున్నాయి.

ఘనంగా టెలివిజన్ డే



మండపేటలో ర్యాలీ చేస్తున్న టీవీ మెకానిక్‌లు

మండపేట: టెలివిజన్ దినోత్సవాన్ని పట్టణంలో గురువారం మండపేటలో టీవీ టెక్నీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కలువపువ్వు సెంటర్ నుంచి రాజరత్న జంక్షన్ వరకూ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంటు నాయుడు పట్టాభి, కార్యదర్శి ఎండీ జిలానీ, కోశాధికారి పిచుక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీవీ టెక్నీషియన్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అదే విధంగా నూతన పరికరాలు అందివ్వాలన్నారు. యూనియన్ నాయకులు చింతా వెంకటలక్ష్మీనారాయణ, పడాల రమణ, చలపతి, బల్లా భద్రరావు, రవి, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలం కార్యదర్శులు

కపిలేశ్వరపురం–1	కె.శివచక్రవర్తి	9948970046
కపిలేశ్వరపురం–2	కె.పండు	9441818405
తాతపూడి	బ్రహ్మాజీరావు	9381725156
అంగర–1	ఆర్ఎంవీవీఎస్ ఈశ్వరరావు	9618861999
అంగర–2	మహమ్మద్ అలీ షేక్	9652244131
పడమర ఖండ్రిక	పి.సత్తిబాబు	9676273393
వెదురుమూడి	వై. శారద	8790515028
వల్లూరు	కె.సత్తిబాబు	9959545391
నేలటూరు	పి.మోహన్	8008707882
నిడసనమెట్ట	జి.విజయ్‌కుమార్	9550096513
వడ్లమూరు	పి.వెంకటేశులు	8919435971
నల్లూరు	పి.రమేష్	9618988149
కాలేరు	యు.సుప్రియ	7981281398
అచ్యుతాపురం	జి.దేవీప్రసన్న	550124927
టేకి	కె.రామకృష్ణ	9951480999
టేకి	ఎస్.శ్రీనివాసు	8978306474
కేదారిలంక	కె.యశ్వంత్‌కుమార్	7780276777

అధికారుల ఫోన్ నంబర్లు

కపిలేశ్వరపురం మండలం

దొరరాజు	సీఐ,మండపేట రూరల్	9440796537
డి.రవికుమార్	ఎస్సై, అంగర పోలీస్ స్టేషన్	9440900770
సాయి చంద్రిక	ఏఈ డ్రెయిన్స్, రామచంద్రపురం	8886066939
వై.వెంకటేశ్వరరావు	డిప్యూటీ ఈఈ, ఆర్అండ్ బీ, రామచంద్రపురం	9440818285
వి.వెంకటరమణ	ఏఈ, ఆర్అండ్‌బీ, మండపేట సబ్ డివిజన్	9440818537
జి.దుర్గాప్రసాద్	ఏపీఎం, ఐకేపీ	9652304198
డేవిడ్‌రాజు	ఎఫ్‌డీఓ, మత్స్యశాఖ	9948029350
కె.రవికిరణ్	ఏపీఓ, ఎన్ఆర్ఈజీఎస్	7702072981
డీవీ రాఘవులు	మండల ఇంజినీరింగ్ అధికారి	9966526720
కామేశ్వరరావ	ఎండోమెంట్ అధికారి	9908792945
భాస్కరరావు	మేనేజర్, ఆర్టీసీ, ఆర్సీపురం డిపో	7382825536
కేడీఎస్ఎస్‌కుమార్	మేనేజర్, ఆర్టీసీ, రావలపాలెం డిపో	9959225537
వెంకటేశ్వరరావు	ఏఎస్‌డబ్ల్యూఓ, సోషల్ వెల్ఫేర్	9492168780
కె.శివనాగమల్లేశ్వరరావు	కార్మికశాఖ అధికారి	9492555059
డీఎస్ఎన్ మూర్తి	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్	9849352664
నాగేశ్వరరావు	ఎక్సైజ్ సీఐ ఆలమూరు	9701287828
కోటేశ్వరరావు	ఉద్యాన శాఖాధికారి	8712625210